Hindu 11/5/2017

# Symposium on smart cities

STAFF REPORTER
VIJAYAWADA

The Information Technology Association of Andhra Pradesh (iTAAP), A.P. State Skill Development Corporation and Efftronics Systems Pvt. Ltd. (ESPL) are jointly organising a two-day national symposium on 'Smart cities- Challenges and opportunities' at Hotel Fortune Murali Park in the city from May 5. The symposium would throw light on the Central government's smart cities programme.

# National symposium on smart cities on May 5

**EXPRESS NEWS SERVICE** @ Vijayawada

INSTITUTE of Taxation & Accounting Professionals (iTAP) in association with Efftronics will organise a two-day national symposium on 'Smart cities- challenges and opportunities' at Hotel Fortune Murali Park here from May 5, Efftronics managing director D Ramakrishna has said.

Addressing a press conference here on Wednesday, Ramakrishna said that the two-day national symposium was aimed at creating awareness among government, industry and academia on various challenges and opportunities available in smart cities arena with latest technological trends like internet of things (IoT), artificial intelligence (AI), machine learning (ML), big data, analytics and mobile applications.

**Rendezvous with who's who**

Experts from Oracle, Intel, Cisco, iVIS, Exa Intelligence (Japan), Videonetics etc., are going to present their papers

Information Technology Minister Nara Lokesh is likely to participate in the inaugural session

Information Technology Minister Nara Lokesh is likely to participate in the inaugural session. Experts from IT and other departments will participate in the symposium and discuss various concepts on the first day which include smart transportation- future of urban mobility, aspects of safety, security and surveillance in smart city, smart grids-shaping the future of smart cities, smart buildings-green way of living and health and education-building healthy and skilled cities, he said.

On the second day, employment and opportunities in smart cities, connectivity-a move towards networked society, sanitation-clean and disease-free India, building sustainable urban environment, platform-fabric of converged technologies, building new energy society and road maps for future, he added.

Experts from Oracle, Intel, Cisco, iVIS, Exa Intelligence (Japan), Videonetics etc., are going to present their papers and deliver keynote address. In addition to the above, about 250 participants from industry, State government and academia are also going to participate in the two-day symposium.

ఆంధ్రభూమి 4/5/2017

# 5, 6 తేదీల్లో జాతీయ స్థాయి సదస్సు

**లబ్బీపేట(విజయవాడ సిటీ):** 5, 6 తేదీల్లో నగరంలోని ఫార్చ్యూన్ మురళీ పార్కులో ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఎఫ్‌ట్రానిక్స్ సహకారంతో 'ఆకర్షణీయ నగరాలు సవాళ్లు-అవకాశాలు' అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ఛైర్మన్ దాసరి రామకృష్ణ అన్నారు. బుధవారం లబ్బీపేటలోని ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరాల్లోనే అత్యధిక జనాభా నివసిస్తున్నారని అందుకు అనుగుణంగా వసతులను కల్పిస్తూ ఆకర్షణీయ నగరాలుగా రూపొందిస్తున్న తరుణంలో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్, లెర్నింగ్, బిగ్‌డేటా అనలాటిక్స్ లాంటి అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పడే అవకాశాలు, సవాళ్ల గురించి ప్రభుత్వ, పారిశ్రామిక, విద్యారంగాల వారికి తగినంత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఉపాధ్యక్షుడు అన్నే ఇంద్రజిత్, దాసరి అన్వేష్, జీఎం జీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసోసియేషన్ ఛైర్మన్ దాసరి రామకృష్ణ

ప్రజాశక్తి 4/5/2017

# రేపటి నుండి స్మార్ట్ సిటీపై జాతీయ సదస్సు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

ఐటి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో, ఐటి అసోసియేషన్ ఆఫ్ అమరావతి ఛాప్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 5, 6 తేదీల్లో నగరంలోని హోటల్ ఫార్చ్యూన్ మురళి హోటల్‌లో స్మార్ట్ సిటీ అనే అంశంపై జాతీయస్థాయిలో సదస్సు జరుగుతుందని అమరావతి ఛాప్టర్ ఛైర్మన్ డి.రామకృష్ణ తెలిపారు. బృందావన్‌కాలనీలోని ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం నగరాల్లోనే నివశిస్తుందని అంచనా అన్నారు. దేశంలోని పౌరుల జీవితాలను, జీవన పరిస్థితులను మెరుగుపరిచేందుకు దీర్ఘకాలికంగా ప్రయోజనకరమైన స్మార్ట్ నగరాలను నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మెషీన్ లెర్నింగ్, అనలిటిక్స్ లాంటి అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానాలతో, స్మార్ట్ నగరాల రంగంలో లభించనున్న ఎన్నో రకాల అవకాశాలు, సవాళ్ల గురించి ప్రభుత్వ, పారిశ్రామిక, విద్యా రంగాల వారికి తగినంతగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీల ఆవశ్యకతను తెలియజేసే విధంగా తాము సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. సదస్సుకు దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సుమారు 250 మందికిపైగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. దేశంలోని అవకాశాలు, వనరులను తెలియజేయడం కోసమే సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సును ఐదో తేదీ ఉదయం రాష్ట్ర ఐటి శాఖా మంత్రి నారా లోకేష్, ప్రారంభిస్తారని, జిల్లా మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొంటారని అన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

ఉపాధ్యాయ మండలకమిటి టీమ్ పాల్గొన్నారు.

# స్మార్ట్ నగరాలపై రెండు రోజుల సింపోసియం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

విజయవాడ, మే 3 కెఎన్ఎన్ ఆర్థికాభివృద్ధికి నగరాలు ఇంజన్లు వంటివి, 2030 నాటికి భారతదేశ జనాభాలో 40శాతంనగరాల్లోనే నివశిస్తుందని అంచనా అని ఎఫ్ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణతెలిపారు. బుధవారం బృందావనం కాలనీలోని ఎఫ్ట్రానిక్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో రామకృష్ణమాట్లాడుతూ ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ , ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ , బిగ్‌డేటా అనలిటిక్స్ లాంటి అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానాలతో , స్మార్ట్ నగరాల రంగంలో లభించనున్న ఎన్నో రకాల అవకాశాలు, సవాళ్ళ గురించి ప్రభుత్వ, పారిశ్రామిక, విద్యా రంగాల వారికి తగినంత అవగాహన కల్పించాల్సిఉందన్నారు. ఈ సందర్భంగా ఐటి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఎఫ్ట్రానిక్స్ సహకారంతో ఈ నెల 5,6 తేదిల్లో విజయవాడలోని మురళీ ఫార్ర్ట్యూన్ నందురెండు రోజుల జాతీయ స్థాయి సింపోసియమ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేస్తున్నట్లు తెలియజేశారు. 11 సమాజాలు వేగంగా మారుతున్నాయని, ప్రతిరోజు వివిధ సమస్యలు పౌరులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పారిశ్రామిక రంగం కూడా ఈ సమస్యలను సంపూర్ణంగా అర్థం చేసుకోకుండా కేవలం రియాక్టివ్ గా పరిష్కారాలను అందిస్తుందని , దీని వలన సమస్యలు శాశ్వతంగా తొలగటం లేదని అన్నారు. పరిశ్రమలు అన్ని ఖర్చు తగ్గింపు వేపుచూస్తూ సమస్యల వేపుసంపూర్ణంగా చూడటం లేదని తెలిపారు. ఈ విధానం వలన భారతదేశంలో తగినన్ని అవకాశాలను అందిపుచ్చుకోవడం లేదన్నారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకుని ఐటిఎపి అన్ని రంగాల వారికి ముఖ్యంగా పారిశ్రామిక ,ప్రభుత్వ ,విద్యారంగాల వారికి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ సింపోసియమ్ ను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఐటిఎపి మెంబర్స్ అన్నె ఇంద్రజిత్, దాసరి అన్వేష్, జనరల్ మేనేజర్ జి.వి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర 4/10/2017

# స్మార్ట్ సిటీలపై 5, 6 తేదీలలో జాతీయసదస్సు

**విశాలాంధ్ర–విజయవాడ (లబ్బీపేట) :** ఆంధ్రప్రదేశ్ ఐటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5,6 తేదీలలో జాతీయస్థాయి సదస్సును నిర్వహించనున్నట్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణారావు తెలిపారు. బుధవారం ఎఫ్‌ట్రానిక్స్ షోరూమ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే జాతీయ సదస్సును హోటల్ ఫార్చ్యూన్ మురళీలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సహకారంతో జరిగే ఈ సదస్సులో 250 మంది ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీలపై పలురకాలైన అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.అన్వేష్, ఎ.ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.